



జెడ్పీ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా డా॥బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లోనూ అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతపురం జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వద్ద జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రా రెడ్డి, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కలెక్టర్ ఎం.గౌతమి రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరి సాంబశివా రెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవలను కొనియాడారు.

'పురం' వైసిపిలో ముదురుతున్న వర్గపోరు..!



- విడివిడిగా పార్టీ కార్యక్రమాలు
- స్వపక్షంలోనే విపక్షంలా నేతలు
- గడపగడపకూ తరహాలోనే తూతూమంత్రంగా 'మా నమ్మకం నువ్వే జగన్'

ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం నియోజకవర్గంకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉంది. రాజకీయంగా హేమాహేమీలు ఇక్కడ నుంచి బరిలో నిలిచారు. 2019లో వైసిపి సునామీని తట్టుకుని పురం నుంచి టిడిపి ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ గెలుపొందారు. రాష్ట్రంలో అధికారంలో చేపట్టిన వైసిపి ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మొహమ్మద్ ఇక్బాల్‌కు ఎమ్మెల్సీ ప్రాతినిధ్యం కల్పించారు. 2024లో ఎలాగైనా హిందూపురం గడ్డపై వైసిపి జెండాను ఎగురవేయాలన్న లక్ష్యంతో ఆ పార్టీ అధిష్టానం నాయకులకు తరచూ దిశానిర్దేశం చేస్తోంది. గత ఆరు నెలల క్రితం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర మంత్రి, రాయలసీమ పార్టీ కో ఆర్డినేటర్ పెదిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు. నాయకులు విభేదాలు వీడి అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించి వెళ్లారు. వైసిపి ముఖ్య నాయకులు ఎందరు చెబుతున్నా పురంలోని ఆ పార్టీ నాయకుల్లో విభేదాలు మాత్రం తగ్గడం లేదు. ఒక రకంగా చెప్పాలంటే రోజురోజుకు ఇవి పెరుగుతున్నాయి తప్పా తగ్గడం లేదు.

ప్రజాశక్తి-హిందూపురం

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సమయంలో కూడా హిందూపురం వైసిపి నేతల్లో గ్రూపులు బయటపడ్డాయి. ప్రస్తుతం జరుగుతున్న మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో అదే సీన్ రిపీట్ అవుతోంది. ఈ నెల 12వ తేదీ బుధవారం నాడు 2వ వార్డులో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పాల్గొంటారని తెలిసి, పోలీసులు ముందస్తుగా ఆ వార్డు వైసిపి అసమ్మతి కౌన్సిలర్‌ను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న అసమ్మతి కౌన్సిలర్లు అందరూ స్టేషన్‌కు వెళ్లి సిఐపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వీరికి వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి మద్దతు ఇచ్చారు. ఇలాంటి చర్యలతో పార్టీ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌పై అసమ్మతి నాయకులు బహిరంగంగానే తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఆయన నాయకత్వం మాకొద్దంటూ బహిరంగ ప్రకటలనలు గుప్పిస్తున్నారు. కొందరికే ప్రాధాన్యత ఇచ్చి, పార్టీ కోసం కష్టపడిన వారిని దూరం పెడుతున్నారనేది అసమ్మతి నేతల వాదన. ఆయనతో కలిసి తాము పని చేయలేమని రాజీనామాలు చేసి, కార్యకర్తలుగా మిగిలిపోయేందుకు సిద్ధమంటూ నాయకులు, కౌన్సిలర్లు ఏకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ మాత్రం పార్టీ కోసం పని చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ కలుపుకుని వెళ్తానని చెబుతున్నారు.

ఎవరి గ్రూపు వారిది..

హిందూపురంలో వైసిపిలో ఎమ్మెల్సీ ఇక్బాల్‌ది ఒక గ్రూపుగా ఉంటే, ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్‌ది మరో గ్రూపుగా ఉంది. గతేడాది దారుణ హత్యకు గురైన చౌళూరు రామకృష్ణారెడ్డి సోదరి తన తమ్ముడి కుటుంబానికి న్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికల్లో తమ కుటుంబానికి ఎమ్మెల్యే టికెట్టు కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈమె మద్దతుదారులు కూడా వైసిపిలో మరో వర్గంగా ఉన్నారు. వీరికి తోడు ఇటీవల దీపిక వేణురెడ్డి అనుహ్యంగా వైసిపిలో తెరపైకి వచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేలాది మంది గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపిలో తామూ ముఖ్య నాయకులం అనేలా ఇటీవల వారి కార్యక్రమాలు ఉంటున్నాయి. పార్టీ సూచించిన అభ్యర్థి వెంట వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని వీరు పైకి చెబుతున్నా ఎమ్మెల్యే టికెట్టు రేసులో వీరు కూడా ఉన్నట్లు వినికిడి. ఇలా ముఖ్య నాయకులు ఎవరికి వారు గ్రూపులను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగుతున్నారు. నాయకులు ఎవరికి వారుగా ఉండడంతో కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు.

రాజీనామాకు సిద్ధమైన అసమ్మతి కౌన్సిలర్లు

హిందూపురం పురపాలక సంఘంలో కొంది మంది కౌన్సిలర్లు పార్టీలో తమకు గుర్తింపు లేదని పేర్కొంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో 12 నుంచి 14 మంది కౌన్సిలర్లు రాజీనామాకు సిద్ధం అన్న సందేశాన్ని ఇటీవల పంపారు. హిందూపురం పురపాలక సంఘంలో వైసిపి గుర్తుతో 29 మంది గెలిచారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన సునీత వెంకటేష్ రెడ్డి గెలిచిన అనంతరం వైసిపిలో చేరారు. దీంతో 30 మంది కౌన్సిలర్లు అధికార పార్టీలో ఉన్నారు. మున్సిపల్ అధికారులు ఎమ్మెల్సీ వర్గంలో ఉన్న వారి కోసం పని చేస్తున్నారని ఆరోపిస్తూ కొంత మంది అధికార పార్టీ కౌన్సిలర్లు ఆగ్రహంతో ఉన్నారు. పదవుల్లో ఉండటంకంటే రాజీనామా చేయడమే మంచిదనే భావనలో ఉన్నారు. దీంతో 12 నుంచి 14 మంది కౌన్సిలర్లు రాజీనామా చేస్తామని హెచ్చరిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాజీనామా చేస్తామని బెదిరిస్తూ పోస్టులు పెట్టడం కాదని, వెంటనే చేసి చూపాలని ఎమ్మెల్సీ వర్గీయులు సవాల్ విసురుతున్నారు.

గందరగోళంలో మానమ్మకం నువ్వే జగన్

అసమ్మతి నేతల విమర్శలు, ప్రతి విమర్శల నేపథ్యంలో హిందూపురంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఏ మేరకు జరుగుతుందో అన్న చర్చ సాగుతోంది. బుధవారం నాడు అధికార పార్టీ కౌన్సిలర్‌ను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లడంతో వర్గపోరు సమస్య మరోమారు బహిర్గతం అయ్యింది. ఇప్పటి వరకు అసమ్మతి కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో ఎక్కడా పాల్గొన్న దాఖలాలు లేవు. వారి వార్డుల్లో ఎమ్మెల్సీ, ఛైర్‌పర్సన్ పాల్గొంటున్నా, అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం పాల్గొనడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఏ మేర విజయవంతం అవుతుందో అన్న సందేహం ఆ పార్టీ శ్రేణుల్లో వ్యక్తం చేస్తున్నారు.



స్టేషన్‌లో నుంచి బయటకు వస్తున్న అసమ్మతి కౌన్సిలర్లు, వైస్ ఛైర్మేన్ బలరామిరెడ్డి(ఫైల్ ఫొటో)



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్, నార్పల

ఈ నెల 17వ తేదీన నార్పలలో జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ఆర్అండ్‌బి అతిథి భవనంలో రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషశ్రీచరణ్, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనల కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసిల రఘురాం, కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ కె.శ్రీనివాసరావులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని తెలిపారు. అధికారులంతా సమన్వయం చేసుకుని పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున తగినంత తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు హాజరయ్యే డిగ్రీకళాశాల యూనివర్సిటీల విద్యార్థులు, జగనన్న వసతి దీవెన లబ్ధిదారులకు సరిపడే బస్సులను ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం, డిటిసిలకు సూచించారు. మంత్రి కెవి.ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభకు హాజరయ్యే వివిధ కళాశాలల విద్యార్థులు, లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ, హెలిపాడ్ నుంచి సభాస్థలి వరకు చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఇప్పటికే జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ ఎస్.మంగమ్మ, గుంతకల్, తాడిపత్రి ఎమ్మెల్యేలు వై.వెంకట్రామిరెడ్డి, పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, రాష్ట్ర విద్యాసలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, ఆర్డీవో మధుసూదన్ పాల్గొన్నారు.

బహిరంగ స్థలం, ఏర్పాట్లు పరిశీలన

నార్పల : ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి నార్పలలో ఏర్పాటు చేస్తున్న సభాస్థలి ప్రాంతం, హెలీప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖా మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, కలెక్టర్ గౌతమి, ఎస్పీ కె.శ్రీనివాసరావు తదితరులు పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు

బిజెపి నేతలపై చర్యలు తీసుకోవాలి

ఎపి ఎన్జీవో జిల్లాకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి - ఉద్యోగుల నిరసన.. సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

కార్పొరేషన్‌లో చట్టాన్ని అమలు చేస్తున్న అధికారులపై బిజెపి నాయకులు అసభ్య పదజాలంతో దూషించడం తగదని ఎపి ఎన్‌టిఒ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, డి.చంద్రమోహన్, సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్ అన్నారు. కార్పొరేషన్ అధికారులపైన బిజెపి నేతల వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం మున్సిపల్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, ఐక్యకార్యాచరణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేషన్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన చట్టాలను నగర పాలక సంస్థ ఉద్యోగులు అమలు చేస్తుంటే బిజెపి నాయకులు మాత్రం బెదిరింపులకు దిగడం ఏంటని ప్రశ్నించారు. అదికూడా బట్టలూడదీసి కొడతామని బెదిరింపులకు గురి చేయడం బాధాకరమన్నారు. ఉద్యోగుల విధులకు ఆటకం కిలిగించే విధంగా ప్రవర్తించిన బిజెపి నాయకులపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎపి ఎన్‌జీఓ ఉపాధ్యక్షులు రవికుమార్, జమీలాబేగం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కోశాధికారి బషీర్‌అహ్మద్, జాయింట్ సెక్రటరీలు అజయ్, లింగమేష్, సిటీ అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సిటీ కార్యవర్గ ఆర్.శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎటిఎం నాగరాజు, నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

బిజెపి నుంచి దేశాన్ని కాపాడుకుందాం

- కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలతో పాలన
- ప్రమాదంలో భారత రాజ్యాంగం, లౌకికతత్వం
- ప్రచార భేరిలో సిపిఎం, సిపిఐ నేతలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ దేశాన్ని ప్రమాదంలోకి నెట్టి వేస్తోందని, ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనంపి దేశాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందదని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరి కార్యక్రమాన్ని అనంతపురంలో ప్రారంభించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం, సిపిఐ నేతలు, కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప తదితరులు పాల్గొన్నారు. అక్కడి నుంచి టవర్‌క్లాక్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అప్రజాస్వామిక, మతోన్మాత విధానాలు అనుసరిస్తూ పరిపాలన కొనసాగిస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు చర్యలను దానికి మద్ధతుగా రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రచారభేరి చేపట్టామన్నారు. 14 నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25న జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ చోట్ల సభలు, సమావేశాలు నిర్వహించనున్నామని తెలిపారు. లౌకితత్వాన్ని అభాసుపాలు అయ్యేలా మోదీ ప్రభుత్వం తయారు చేసిందన్నారు. అన్నదమ్ముల్లాగా జాతుల్ని కలిసిమెలిసి జీవించాలని మహాకవులు చెప్పిన సూక్తులన్ని విద్వేషాలు, పగలతో ఒకరిపైఒకరు అనుమానాలతో కల్లోలంగా జీవించే పరిస్థితిని మోదీ ప్రభుత్వం తెచ్చి పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను తన ఆధీనంలో ఉండాలని, తాను చెప్పినట్లుగానే ఆమోదించాలనే నియంతృత్వ పోకడలతో పాలన సాగిస్తోందని చెప్పారు. బిజెపి అధికారంలోకి రాకమునుపు ఒక మాట అధికారంలోకి వచ్చాక మరోలా వ్యవహరిస్తూ రాష్ట్రాల పట్ల పెత్తనం చెలాయిస్తోందన్నారు. రాష్ట్రానికి ఇస్తామన్న ఏ ఒక్క హామీని మోదీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఏర్పాటు చేస్తామన్న జాతీయ సంస్థలు ఏ ఒక్కటీ ఏర్పాటు చేయలేదన్నారు. ఇచ్చిన సెంట్రల్ యూనివర్శిటీని కూడా కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించకుండా, విద్యార్థులు ఇబ్బందుల నడుమ విధ్యనభ్యసించేలా నిర్వీర్యం చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అందరూ కలిసి కట్టుగా ఉద్యమించి మోదీ ప్రభుత్వానికి సాగనంపాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రజలను చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జగదీష్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పరిపాలన చేస్తోందని ధ్వజమెత్తారు. మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చీలిక తెచ్చి రాజకీయ పబ్బం గడుపుకుంటోందన్నారు. దేశ సంపదనను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టిందన్నారు. ప్రజలపై భారాలు మోపుతూ నడ్డీ విరుస్తోందన్నారు. బిజెపి పాలన ఇలాగే కొనసాగితే 2025 నాటికి దేశం పేదదేశంగా మారే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఇలాంటి పరిస్థితి తీసుకొచ్చిన మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, నాయకులు గోపాల్, వెంకటనారాయణ, మసూద్, బాబు, రాజీవ్ కాలనీ ఎంపిటిసి రామీజాబీ, ఇస్మాయిల్, సురేష్, డేవిడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, శ్రీరాములు, లింగమయ్య, రమణ, పద్మావతి పాల్గొన్నారు.



ప్రచార భేరి కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

నిబంధనల మేరకే ప్లాస్టిక్ నిషేధం

అనని మాటను అధికారులకు ఆపాదించడం బాధాకరం

మేయర్ మొహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగానే అధికారులు నిబంధనలకు లోబడే దుకాణాలపై దాడులు నిర్వహించారని మేయర్ మొహమ్మద్ వసీం స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధికారుల పట్ల బిజెపి నేతలు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. ప్లాస్టిక్ క్యాన్సర్ కంటే ప్రమాదకరమని స్వయానా దేశ ప్రధాని నరేంద్రమోడీ చెబుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకే నగరంలో ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయితే వ్యాపారులు ఉన్నఫలంగా బ్యాన్ చేస్తే తమకు ఇబ్బంది అవుతుందని, తమ వద్ద ఉన్న స్టాక్ అయిపోయే వరకైనా గడువు ఇవ్వాలని కొరారన్నారు. పలుమార్లు గడువు పెంచినా దుకాణదారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతోనే పొల్యూషన్ బోర్డు శాఖ అధికారులకు సమాచారమిచ్చి వారి నిబంధన మేరకే దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అయితే వాస్తవాలను వక్రీకరిస్తూ బిజెపి నేతలు ఒక వర్గాన్ని రెచ్చగొట్టేలా వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. నగరంలో ఏ వ్యాపారికీ, ఏవర్గానికి అధికారులు వ్యతిరేకం కాదన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించినప్పుడే నగరాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు శ్రీనివాసులు, కమల్‌భూషణ్, బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ మొహమ్మద్ వసీం

నిత్యావసర వస్తువులు పంపిణీ

గుత్తి : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని లచ్చానుపల్లి రోడ్డులో ఉన్న నిరాశ్రయుల ఆశ్రమంలో నేషనల్ థర్మల్ పవర్ గ్రిడ్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం కొత్తూరులోని స్వీట్ సేవియర్ చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన వృద్ధ అనాధాశ్రమంలో నిత్యావసర వస్తువులతో పాటు దుప్పట్లు, చాపలు అందజేశారు. నేషనల్ థర్మల్ పవర్ గ్రిడ్ డిజిఎం ఏవీ చారి, అన్నపూర్ణమ్మ, చంద్రమోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. వృద్ధులకు, అనాథలకు పండ్లు పంపిణీ చేశారు.

సామాజిక ఐక్యతకు ప్రతిరూపం రంజాన్

అనంతపురం : అక్బర్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో సాయినగర్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తూ జరుపుకుంటారని తెలిపారు. డాక్టర్ అక్బర్ ఆధ్వర్యంలో ప్రార్థనలో పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం


అనంతపురంలో నివాళి అర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు


జెఎన్‌టియులో నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుత్తి

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం కార్యవర్గ సభ్యురాలు సావిత్రమ్మ అన్నారు. శుక్రవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పట్టణంలో ప్రచారం చేపట్టారు. మతోన్మాద బిజెపి, పెరిగిన ధరల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు, రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వి.నిర్మల, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.మున్నీ, సిపిఐ నాయకులు నరసింహ, మాబు మాహముద, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో..

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ కె.శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఆర్ఎస్ఐ లు రాజశేఖర్ రెడ్డి, భాస్కర్, రమేష్ నాయక్, ప్రవీణ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఏ నారాయణపురం నుంచి బైక్ ర్యాలీ చేపట్టారు. కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప హాజరై జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి జిల్లా పరిషత్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబద్కేర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎండ వేడిమి ఉన్న నేపథ్యంలో జయంతిలో పాల్గొన్న వారందరికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, జిల్లా నాయకులు అక్కులప్ప, ఎర్రిస్వామి, నల్లప్ప, రాజా, శివ, మోహన్, మద్దిలేటి, కృష్ణ, శంకర్, నాగేంద్ర, శ్రీరామ్, రాజశేఖర్, మహబూబ్‌బాషా, షరీఫ్, వలి, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ఎడిసిసి బ్యాంకులో..

స్థానిక ఏడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు చైర్ పర్సన్ లిఖిత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. బ్యాంకు సీఈవో రాంప్రసాద్, జనరల్ మేనేజర్ సురేఖరాణి, నాబార్డ్ డిడిఎం అనురాధ, బ్యాంకు సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జెఎన్‌టియులో..

జెఎన్‌టియు పరిపాలన భవనం వద్ద ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన, రెక్టార్ ఆచార్య విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వర్సిటీ ఎస్‌సి, ఎస్‌టి సెల్ కోఆర్డినేటర్ ఆచార్య రజిత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. డైరెక్టర్లు ఆచార్య కేశవరెడ్డి, ఆచార్య దుర్గా ప్రసాద్, ఆచార్య సుబ్బారెడ్డి, ఆచార్య సురేష్‌బాబు, ఆచార్య శోభాబిందు, ఆచార్య కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

ఒటిపిఆర్‌టిలో..

జెఎన్‌టియు అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ ప్రాంగణంలో ఆచార్య బి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రభాకర్, బోధన, బోధనేతర నేతర సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో..

జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా కార్యదర్శులు చొప్పా చంద్రశేఖర్, సిద్ధు, జిల్లా సంయుక్త కార్యదర్శులు జయమ్మ, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ తదితరులు

గుత్తి : మున్సిపల్ చైర్ పర్సన్ డి. వన్నూరుబీ, ఎంపీపీ జి.విశాలాక్షి, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ జి.గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దార్ ఎస్.మహబూబాషా పూలమాలేసి నివాళులు అర్పించారు. ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఈఈ రాజశేఖర్, డిప్యూటీ ఈఈ మేఘరాజు, ఎఇలు శ్రీ కుమార్, మధుసూదన్, చంద్రశేఖర్ లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రామాంజనేయులు, పిఆర్‌ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో, గుంతకల్లు రోడ్డులో టిడిపి మండల కన్వీనర్ బర్దివలి, నాయకుడు దిల్కా శీనా ఆధ్వర్యంలో, ఏపీ రాష్ట్ర పెన్షనర్ల భవనంలో అధ్యక్షుడు కె.అబూబకర్, ఉప కార్యదర్శి జేన్నే కుళ్లాయిబాబు ఆధ్వర్యంలో, అంబేద్కర్ భవనం వద్ద ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో, తురకపల్లిలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఈరన్న, పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకురాలు సునీత ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. డీఎస్పీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు.

అనంతపురం : నగరంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఉషా శ్రీ చరణ్, కలెక్టర్ గౌతమి లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడిపత్రి : స్థానిక బస్టాండ్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరవకొండ : వజ్రకరూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి విరుపాక్షి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, సిపిఎం సుధాకర్, రాజేష్, రాము, గ్రామ సర్పంచి పాల్గొన్నారు.

శింగనమల : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, ఎర్రిస్వామి, చంద్రశేఖర్, ఆంజనేయులు, శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, ఓబిరెడ్డి, శివమల్లయ్య,, మునెప్ప, కేశన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : సిపిఎం మండల కార్యదర్శి శివశంకర ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ మండల కమిటీ సభ్యులు ఎం.రామయ్య, వలీ, సోమశేఖర్, సరస్వతమ్మ, వెంకటమ్మ, కృష్ణవేణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ నంగినేని భవాని, వైస్ చైర్ పర్సన్లు మైమున్, నైరుతిరెడ్డి, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జింకల రామాంజి నేయులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : సిపిఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి చింత పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆదినారాయణ, మండల అధ్యక్షుడు వీర నాగరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

అనంతపురం కార్పొరేషన్ : సిఐటియు అనుబంధ సంస్థ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎటిఎం నాగరాజ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ రమణారెడ్డి, హెల్త్ ఆఫీసర్ గంగాధర్‌రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

యాడికి : స్థానిక జెడ్పిహెచ్ హైస్కూల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్పంచి పండు అనురాధ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పండు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అనంతపురం డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్ద పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహ, బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పొట్టే గంగాధర్ తదితరులు నివాళి అర్పించారు.

నార్పల : స్థానిక పంచాయతీ కార్యాలయంలోని అంబేదర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ విద్యా సలహాదారు సాంబశివారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, ఎంఐఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, సర్పంచి సుప్రియ, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు స్థానిక పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు ప్రవీణ్, రామకృష్ణ, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.గొల్లపల్లి గ్రామంలో సిద్ధరాచర్ల సర్పంచి రామాంజనేయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

శింగనమల : టిడిపి అనంతపురం అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, సింగనమల గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ మాసూల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, దండు విజయ్‌కుమార్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు నరేంద్ర కుమార్ యాదవ్, ముంతా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ శైలజనాథ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి పూల ప్రసాద్, జిల్లా ఒబిసి చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్రెడ్డి భాస్కర్ రెడ్డి, వనమాల నాగరాజు, విష్ణు నారాయణ, ఓబీసీ చైర్మన్ బండి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందవాడ ప్రకాష్, ప్రభాకర్, వన్నూరుస్వామి సహకారంతో తహశీల్దారు శ్రీనివాసులు, ఎస్ఐ శివ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కలగాలనిల్లి గ్రామంలో 30 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశార. ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే శంకరన్న ముద్దుల చెరువు మల్లి, గోనేహాల్ ఎంపిటిసి వెంకటస్వామి, హెచ్ఎల్‌సి రేవన్న, ఉపాధి హామీ నాగేంద్ర, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విఆర్ఎలు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఎస్సీ, ఎస్టీ, ఆర్‌టిసి, ఉద్యోగ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఉరవకొండలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పెద్ద ముష్టూరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు 10 ఆటోలలో ఆర్‌అండ్‌బి బంగ్లా వద్దకు చేరుకుని అంబేద్కర్ సర్కిల్ వద్దకు ర్యాలీ నిర్వహించారు. మాజీ సర్పంచి గుండ్రాయప్ప ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్, జిడిహెచ్ఎస్ఎస్, కాంగ్రెస్, వైసిపి నాయకులు వేరువేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఉద్యోగ సంఘాల నాయకులు సాకే భాస్కర్, మినుగ భాస్కర్, దుర్గా ప్రసాద్, వంశీకృష్ణ, శ్రీరాములు, రామకృష్ణ, రాజ్‌కుమార్, పెద్ద ఓబులేసు, ఆర్టీసీ యూనియన్ నాయకులు నారాయణస్వామి, ఓబులేసు, రామాంజనేయులు, నాగరాజు, కుల సంఘాల నాయకులు వంకాయల గోవిందు, గంగన్న, వెంకటప్ప, కాంగ్రెస్ నాయకులు వడ్ల ఆంజనేయులు, సోనియా శీన, ఇంద్రావతి ఓబులేసు, అబ్బాస్, టిడిపి నాయకులు పురుషోత్తం, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : తాడిపత్రి వైసిపి నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో పామిడి రూరల్ సిఐ రామక్రిష్ణ, ఎస్ఐ రాజశేఖరరెడ్డిలు పాల్గొన్నారు. ఎంపీపీ శ్రీదేవి, సర్పంచి వరలక్ష్మి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి, సిపిఎం, సిపిఐ, టిడిపి, బిఎస్‌పి, ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల నాయకులు విడివిడిగా అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.

పుట్లూరు : సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామాంజి, సూరి, భాస్కర్‌రెడ్డి, పెద్దయ్య, పూలరంగడు, వెంకట చౌదరి తదితరులు పాల్గొన్నారు. సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు డి.పెద్దయ్య, ఆర్.నాగేశ్వరావు, డి.రవికుమార్, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న, రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు నడుద్దామని మంత్రి ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళుర్పించారు. డీఎస్పీ శ్రీనివాసులు, రూరల్ సీఐ శ్రీనివాసులు, పట్టణ ఎస్ఐ నాగమధు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాధవ, వెంకటేశులు తదితరులు నివాళుర్పించారు.

కణేకల్లు : రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాజగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, డాక్టర్ సోమన్న, టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, వైసిపి నాయకులు మారంపల్లి నాగరాజు, మహబూబ్‌పీరా, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, హరిజనవాడలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, పట్టణ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారభేరి


ప్రజాశక్తి-గుంతకల్లు


గుంతకల్లులో ప్రచారభేరి నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార భేరి చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి పొట్టి శ్రీరాము కూడలి వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, దాసరి శ్రీనివాసులు, సీపీఐ నియోజికవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నుండి 30వ తేది వరకు ప్రచార భేరి కొనసాగుతుందన్నారు. మోడీని గెద్దెదించండి దేశాన్ని రక్షించండి అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. బిజెపి ప్రభుత్వం గత 9 సంవత్సరాల నుండి ఒక పథకం ప్రకారం మత విద్వేషాలు రెచ్చగొట్టడం భారత రాజ్యాంగాన్ని, లౌకిక తత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం చేస్తోందన్నారు. మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం, నిర్బందిస్తోందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోగా ఉత్తరాంధ్ర జిల్లాలకు తల మానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ప్రధానమైన రాజకీయ పార్టీలు మోడీని ఒక్క మాట అనడానికి భయపడుతున్నాయని అన్నారు. మోడీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కసాపురం రమేష్, మారుతీ ప్రసాద్, సాకే నాగరాజు, తిమ్మప్ప, సీపీఐ మండల కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి రామాంజినేయులు, ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, కెవిపిఎస్ నాయకులు జగ్గలి రమేష్, పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక, నిరంకుశ విధానాలపై ఈ నెల 14 నుండి 30 వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి నిర్వహించారు. స్థానిక గంగమ్మ ఆలయం సమీపంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి, సహాయ కార్యదర్శి మద్దిలేటి, క్రిష్ణనారాయణ, సిపిఐ జిల్లా నాయకులు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, నాయకులు రంగనాయకులు, మల్లికార్జున, అల్లాబకాష్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల్లా మోసపు మాటలు చెప్పం


అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న మంత్రులు పెద్దిరెడ్డి, ఉషశ్రీ

రూ.13 కోట్లతో గురుకుల పాఠశాల పూర్తి చేశాం
ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

తాము తెలుగుదేశం పార్టీ నాయకుల్లా కల్లబొల్లి కబుర్లు చెప్పడం లేదు, చేసింది మాత్రమే చెబుతున్నామని ఎమ్మెల్యే శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుక్కరాయ సముద్రం మండలం కొర్రపాడులో రూ.13 కోట్లతో నూతనంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే పద్మావతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ పాఠశాలకు 5 ఎకరాల భూమి కేటాయించారన్నారు. తెలుగుదేశం పాలనలో కేవలం రూ.2 కోట్లు ఖర్చు పెట్టి దానిని అనాథలా వదిలేశారని అన్నారు. 450 మంది విద్యార్థినులను ఇక్కడ కాకుండా వేరే చోటుకి మార్చి, నానా అవస్థల పాలు చేశారన్నారు. వారి దీనావస్థ చూసి వెంటనే గురుకుల పాఠశాలను అక్కడ నుంచి వేరే చోటుకి మార్పించానని అన్నారు. జగనన్న దగ్గరకు వెళ్లి పరిస్థితి వివరించగా రూ.5 కోట్లు మంజూరు చేశారన్నారు. రూ.13 కోట్లతో గురుకుల పాఠశాలను పూర్తి చేయడం, అదీ మహానుభావుడు అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘ నాయకులు, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి -అనంతపురం

వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గత వారం అనంతపురం రూరల్ పరిధిలోని భైరవనగర్ లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమకు తాగునీటి సమస్య ఉందని, దానిని పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. శుక్రవారం భైరవనగర్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వద్ద రూ.30 లక్షల అంచనాతో తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ రంగయ్యలు హాజరయ్యారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, సర్పంచి ఉదయ్, ఉప సర్పంచి సుమిత్ర, ఎంపిటిసి ఆశాజ్యోతి, వైసీపీ నాయకులు జయరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదల వ్యతిరేక పాలనను సాగనంపుదాం..

మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రంలో పేదల వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని 15వ వార్డు పరిధిలో ఉన్న ముత్తరాసి కాలనీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలను విపరీతంగా పెంచారన్నారు. అంతేగాకుండా నిత్యావసర సరుకుల ధరలను భారీగా పెంచి సామాన్యుల నడ్డి విరిచారన్నారు. మరోవైపు పేదల పక్కా ఇళ్ల నిర్మాణం పూర్తిగా పడకేసిందన్నారు. రాయదుర్గంలోని పలు కాలనీల్లో ఐదు రోజులకోసారి కూడా మంచినీరు సరఫరా కావడం లేదన్నారు. రోడ్లు, మురుగునీటి కాలువలను శుభ్రం చేయడం లేదన్నారు. నాలుగేళ్లలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, పెన్షన్ల కన్నా తొలగించినవే ఎక్కువగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. పాలకుల్లో జవాబుదారీతనం లేకపోవడం వల్ల ప్రజలకు చిన్నపాటి పనులు కూడా కావడం లేదన్నారు. కావున ఈ ప్రభుత్వాన్ని సాగనంపి అభివృద్ధి పరుగులు పెట్టించే చంద్రబాబును తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, కొండాపురం శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్‌బాషా, చేనేత మాజీ రాష్ట్ర డైరెక్టర్ టంకశాల హనుమంతు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, ఎస్సీ సెల్ మల్లి, సత్తి, తదితరులు పాల్గొన్నారు.

సేవాపథకం అందుకున్న డీఎస్పీ శ్రీనివాసులు

కళ్యాణదుర్గం : ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా అందించే పోలీసు సేవా పథకాల్లో కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులుకు మహోన్నత సేవాపథకం వరించింది. ఇటీవల జిల్లాలో అంతర్రాష్ట్ర ఆయుధ ముఠాను అరెస్టు చేయడంలో, హవాలా దోపిడీ చేసిన కేరళ రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు కేసులో కీలకపాత్ర పోషించినందుకు సేవా పతకం లభించింది. ఈయన 2006లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు సేవా పతకం, 2013లో ఇండియన్ పోలీసు మెడల్, 2017లో పోలీసు ఉత్తమ సేవా పతకం పొందారు. ఇప్పుడు మహోన్నత సేవా పతకం అందుకోవడంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలతోపాటు సామాన్య ప్రజానీకం అభినందిస్తున్నారు.

సర్పంచి తిమ్మక్కకి వీడ్కోలు

బొమ్మనహాల్ : మండలంలోని ఎలంజి గ్రామపంచాయతీ తిమ్మక్క అకాల మతి చెందింది పాటకు తెలిసిందే ఆమె అంతిక్రియలు విరాళ మండలంలోని సోమలాపురంలో తన స్వగృహం నుండి ప్రారంభమైన అంతిమయాత్ర కన్నీటి వీడ్కోలుతో సాగింది ఆమెకు చివరిసారిగా వీడ్కోలు గ్రామ సర్పంచులు మరియు ఎంపీటీసీ మెంబర్లు మరియు ప్రజా పరిధిలో ప్రజలు పాల్గొని అంతిమ కార్యక్రమం కొనసాగించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని వీడ్కోలు పలకడం జరిగింది

సమాజ సేవే యూనియన్ బ్యాంకు లక్ష్యం

రీజినల్ హెడ్ జితేంద్ర కుమార్ మిశ్రా

అనంతపురం : సమాజ సేవే యూనియన్ బ్యాంకు ప్రధాన లక్ష్యమని రీజినల్ హెడ్ జితేంద్ర కుమార్ మిశ్రా పేర్కొన్నారు. శుక్రవారం అరవిందనగర్ లోని బాలికల సంక్షేమ అథిగృహం -2 ను యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ జితేంద్ర కుమార్ మిశ్రా, డిప్యూటీ రీజినల్ హెడ్ అశ్వర్థ నాయక్ ఇతర బ్యాంకు అధికారులు సందర్శించారు. బాలికల వసతి గృహానికి నీటి శుద్ధి పరికరం వితరణ చేశారు. కార్యక్రమంలో వార్డెన్, బ్యాంక్ అధికారులు మహంతి, గోపన్న, రామాంజనేయులు, థామస్ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల పక్షపాతి బిఆర్.అంబేద్కర్



హిందూపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



రొద్దంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న బికె,

జిల్లావ్యాప్తంగా ఘన నివాళి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని ఎస్పి మాధవరెడ్డి కొనియాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉన్నత వర్గాల నుంచి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్యసాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి.రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డీఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి, ఎఆర్ డీఎస్పీ విజయకుమార్, ఎస్‌బి సీఐ రవీందర్‌రెడ్డి, ఆర్‌ఐ టైటస్, ఆర్‌ఐ శ్రీశైలంరెడ్డి, వెల్ఫేర్ ఆర్‌ఎస్‌ఐ చంద్రశేఖర్, ఎఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

నంబులపూలకుంట : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంతేగాకుండా దేశానికి రాజ్యాంగాన్ని రచించి ఇచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు.

మడకశిర : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అఖిలపక్ష, ప్రజా సంఘాల నేతలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, వైటీ ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పురుషోత్తం, జోనల్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్, దళిత, ఉపాధ్యాయ ప్రజాసంఘాల నేతలు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ విశ్రాంత ఉద్యోగి మల్లికార్జున, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బూతన్న, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్, పట్టణ కన్వీనర్ మనోహర్, కృష్ణమూర్తితదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : అంబేద్కర్ జయంతి వేడుకలు భాగంగా పట్టణంలో యువకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటంతో ముత్యాల పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ, హిందూపురం పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బస్టాండ్ నందు అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బరాయుడు, గోరంట్ల సర్పంచి సరోజ నాగే నాయక్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి జయరాం నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రొద్దం : అంబేద్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పెనుకొండ పావగడ ప్రధాన రహదారిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా ప్రభుత్వ అధికారులు రొద్దం సచివాలయం 1లో తహశీల్దార్ అనంతచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఈవోఆర్డీ కేశవరెడ్డి, వి ఆర్‌ఒలు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బరత్నమ్మ, నరసింహులు, నరహరి, చిన్నప్పయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : అంబేద్కర్ జయంతి వేడుకలను బత్తలపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు. చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటిసీ జిబి శివకుమార్, సర్పంచులు, దళిత యువకులు. పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు. ఎర్రగుడి శ్రీరాములు, మోతాది వెంకటరమణ, మోతాది అకులప్ప, బి ఉత్తన్న జంపాల వెంకటరమణ, వైసీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ జగన్మోహన్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎస్ ఫయాజ్ అలీ మాజీ జడ్పిటిసి ,,,,,,,,భాస్కర్ రెడ్డి. సింగల్ విండో అధ్యక్షుడు ఎస్పీ హైదర్ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెనుకొండ : అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ సర్కిల్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ సర్కిల్లో సవితమ్మ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

కదిరి : వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకట రమణ, కదిరి టౌన్ ప్రెసిడెంట్ బాహుద్దీన్, వైసిపి రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, దళిత నేత కొమ్ము భాస్కర్, కదిరి రూరల్ వైస్ ఎంపిపి బత్తల ఆదినారాయణ, బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్, యేసు రత్నం, ముబారక్, జాహా, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం సున్నపుగుట్ట తండా ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు అధ్యక్షతన రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగేళ్ల రంజిత్, కార్యదర్శి మామిళ్ల పృథ్వీరాజ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కొత్తచెరువులో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ టిడిపి వైయస్సార్ మాల మహానాడు పార్టీల నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు అలాగే డీఈవో కార్యాలయంలో డీఈవో మీనాక్షి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బుక్కపట్నం : అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నియోజకవర్గ అధ్యక్షురాలు సాకే యశోద, సర్పంచి నాగలక్ష్మి రాజు, సత్య సాయిజిల్లా టిడిపి కార్యదర్శి సాముకోటి ఆదినారాయణ, నాయకులు వెంకట నారాయణ రెడ్డి, లావణ్య గౌడ్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి అంబేద్కర్ అని పెడపల్లి సర్పంచి మంగ్లీ బాయ్ పేర్కొన్నారు. పెడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపాల్ నాయక్, ఎంపీటీసీ సరస్వతి బాయ్, పంచాయతీ సెక్రెటరీ నరేష్, వార్డ్ మెంబర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు తిరుపాల్, శ్రీనివాసులు,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద టిడిపి మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ ఎంపీపీ ఆదినారాయణ, నాయకులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని దొడగట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత తదిరులు పాల్గొన్నారు. విగ్రహ దాత సవిత మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనం గురించి వివరించారు.

మడకశిర రూరల్ : పట్టణంలోని పలు చోట్ల అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ర్యాలీగా చేపట్టారు. అంబేద్కర్ సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ భాస్కర్, యుటిఎఫ్ ఎస్టీ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణచ బూతన్న, జోగప్ప తదితరులు పాల్గొన్నారు

అమరాపురం : మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వాగేష్, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ స్వారక్క నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తనకల్లు : మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీకటిమానపల్లి మాజీ ఎంపీటీసీ నారాయణ, నారాయణప్ప, చిన్నప్ప, పారేసు, శంకర తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండల పరిధిలోని ఈదుల బలాపురం గ్రామానికి చెందిన యువకులు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం హిందూపురం మండలం మోత్కుపల్లి గ్రామంలో గల రూప వృద్ధాశ్రమానికి సరుకులు అందజేశారు. ఒక క్వింటాల్ బియ్యం, పది కేజీల కందిపప్పు, ఐదు లీటర్ల వంటనూనె, ఐదు కేజీల చక్కెరను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అంజన మూర్తి, వెంకటనారాయణ, సదా శివ, అనుశ్రీ , అంజనమ్మ ,నారాయణమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : అంబేద్కర్ జయంతిన ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమిటీ గౌరవ అధ్యక్షులు తలుపుల గంగాధర్, కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబన్న , డిపో మేనేజర్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

హిందూపురం :అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం జగన్ పాలన సాగుతోందని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైసిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటుఉ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మేన్లు జబివుల్లా, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబికాలక్ష్మినారాయణ, రమేష్‌కుమార్, అమర్నాథ్, చంద్రమోహన్, ఆదినారాయణ, దుర్గా నవీన్, కౌన్సిలర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.. సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నరసింహప్ప, రాము తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పెనుకొండ : పట్టణంలోని కోర్టు ఆవరణలో, న్యాయవాదులు భవనములో సీనియర్ సివిల్ జడ్జి ఎం.శంకర్ రావు , జూనియర్ సివిల్ జడ్జి ముజిబ్ పసల సయ్యద్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుఅర్పించారు. ఈ కార్యక్రమంలో ఎజిపిఎం భాస్కర్ రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, ఎజిపి భాస్కర్ రెడ్డి,న్యాయవాదులు ఎన్.వి.శివ శర్మ, ఆసిఫ్,నాగిరెడ్డి మోహన్ నాయక్, శ్రీనివాస్, అశ్వర్థనారాయణ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కె. కార్తీక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ధర్మవరం టౌన్ :అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కళాజ్యోతిలో ఉన్న విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు పెనుజూరినాగరాజు, భాగ్యలక్ష్మి, నాయకులు చందమూరి నారాయణరెడ్డి, చౌడయ్య, పురుషోత్తంరెడ్డి, చాంద్‌బాషా తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా టిడిపి నాయకులు బోయ రవిచంద్ర చింత పులుసు పెద్దన్న, మేకల రామాంజినేయులు, నాగూర్‌హుస్సేన్, క్రిష్ణాపురం జమీర్ అహమ్మద్, రాళ్లపల్లి షరీఫ్, అంబటిపనత్, పల్లపు రవీంద్ర, గోసలశ్రీరామలు, చీమలరామాంజి, గంగారపు రవి, అత్తార్ హింబాషా, కేశగాళ్ల శీన, పల్లపు శివశంకర్, ఇర్షాద్, తిరుమలేష్, తోట వాసుదేవ, మందల సురేష్, చెలిమి శివరాం, నాగేంద్ర పాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, నాయకులు బెస్త శ్రీనివాసులు, నాయుడునాయక్ తదితరులు నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు జయసింహా, ఆంజనేయులు, రామకృష్ణనాయక్, లక్ష్మయ్య, రాంప్రసాద్, రామాంజినేయులు, లక్ష్మీనారాయణ తదితరులు నివాళులర్పించారు. అదేవిధంగా ఎపి మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూటూరు మహేంద్ర ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గొడ్డుమర్రి వెంకటేష్, వెంకటరమణ, పరశు రాముడు, రామ్మోహన్, తీర్థప్రసాద్, పవన్ కల్యాణ్ అంబేద్కర్ విగ్రహానికి హలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు బూదెప్ప, రామాంజినేయులు, తాడిమర్రి రామాంజినేయులు, సుధాకర్, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సత్యకృష్ణ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చెన్నేకొత్తపల్లి : అందరివాడు ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే న్యామద్దెల ఆటో ముత్యాలప్ప ఆర్థిక సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మజ్జిగ అంజలి, జడ్పీటీసీ మెట్టు గోవిందరెడ్డి, సర్పంచి ధనుశ్రీ, ఎంపిడిఒ నాగరాజునాయక్, హౌసింగ్ ఎఇ నాగరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ డోలా రామచంద్రారెడ్డి, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, నాయకులు ప్యాదిండి నరసింహారెడ్డి, పవనకుమార్‌రెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.